

# పసిహృదయం

ఎమ్.హేమలత

బడికి టైమవుతూందని చకచకా తయారవుతూంది వసంత ఇంకా పది నిమిషాలు కూడా లేదు లేటుగ వెళ్తే టీచరు బయట నిలబడమంటుంది ఎండలో నిల్చోవడం తనకేం కష్టం కాదు. కాని పిల్లలందరు తన వేపు చూస్తే మాత్రం తనకి చచ్చే సిగ్గేస్తుంది. అదిగో బాబ్జీ వస్తున్నాడు. 'తొందరగా రారా టైమైంది'

అంటూ వాడిని కొంచెం గట్టిగా లాగింది అంతే వాడు ఆరున్నొక్క రాగం యెత్తు కున్నాడు లోపలినుండి కమల వస్తూనే కేకలువేయడం మొదలెట్టింది "వసూ! ఎందుకే వాడినట్లా కొట్టావ్? చిన్న వన్నాసి, నెమ్మదిగా బుజ్జగించి తీసికెళ్ళ లేవూ? ఎంత విసురే అమ్మా నీకు! కాస్త నెమ్మది నేర్చుకో తల్లీ' అంటూ

వసంత వచ్చిన కోపాన్ని దిగమింగు కొని బాబ్జీని తీసికెళ్ళింది. వసంతకన్న రెండేళ్ళ చిన్న అయిన ప్రమీల సంచి వూపుకుంటూ ముందు దర్జాగా నడుస్తూంది వసూకి ప్రమీలని చూస్తే ఒళ్ళు మండింది. ఎంతసేపు తనకే అంటగట్తారే వెధవని! ఏం! ప్రమీ తీసికెళ్ళకూడదూ? ఏమయినా అంటే అమ్మ అది చిన్నది. నువ్వు పెద్ద దానివి అంటుంది ఎంత పెద్దదాన్నో మరి! స్కూలు గేటు కనిపించగానే తమ్ముడి చేయి వదలిపెట్టి క్లాసులోకి వెళ్ళింది వసంత

"నాన్నగారు ఆఫీసునుండి వచ్చినట్లు న్నారు" అనుకుంటూ హోమ్‌వర్క్ చేసు కుంటున్న వసంత, నాన్నగారి కేకలకి చివ్వున తలెత్తి చూసింది "వసూ! బాబ్జీ మోకాలు చూడు యెంతలా కొట్టుకు పోయిందో! వాడిని కొంచెం చూసుకో మని నీ కెన్నిమార్లు చెప్పాను! వాడేం ే తమ్ముడు కాడా? నన్ను కాదన్నట్లు వుంటావేం!" కళ్ళెర్రచేసి తనవేపు చూస్తూన్న తండ్రిని చూసి బెదిరిపోయింది వసంత ఎప్పుడు పడ్డాడో వసంతకి అసలు తెలీదు. తను స్కూలునుండి బయటికి వచ్చేటప్పటికే ప్రమీల, బాబ్జీ బయలుదేరి వచ్చేసినట్లున్నారు. తనకు కనిపించలేదు ఇంటికి వచ్చాక కూడా తన చదువుగొడవలో పడిపోయి, తమ్ముణ్ణి చూడలేదు తప్పంతా తనదే అన్నట్లు తండ్రి అంటూంటే వసంతకి దుఃఖం ఆగలేదు తనలో తనే వెక్కుతూవుంటే తల్లి వచ్చి "ఊ చాల్లే ఏమైనా అంటే చాలు నెత్తిమీద వుంటుంది నీళ్ళకుండ. ఆ డెట్టాల్ యెక్కడుందో ఇలా ఇవ్వు. కాస్త కడిగి నెబాసల్ఫ్ పౌడర్ వేస్తాను. పని హడావిడిలో వుండి నేను కూడా గమనించలేదు" అంది తల్లికి అవన్నీ అందించి మళ్ళీ పుస్తకాలు ముందేసుకుని కూచుంది వసంత

అన్నాలవేళ అయింది కంచాలు టేబిల్‌మీద సర్దలేదని అమ్మ యెక్కడ కేకలు వేస్తుందో అని వసంత గబగబా అన్నము గిన్నెలు అవీ పెడుతూంటే ప్రమీల వచ్చితన కంచం దగ్గరకు లాక్కుని కూచుంది ఆ విసురుకి మంచి నీళ్ళ గ్లాసు ఒలికి టేబిల్ అంతా నీళ్ళ మయమయింది అన్నాలు పెడదామని లోపలికి వస్తున్న కమల తప్పెవరిది? అన్న ప్రశ్నకి తావివ్వకుండా అపరాధిలా నిలబడ్డ వసంత వీపుని విమానపుమోత ప్రోగిం చింది ఏడుస్తూ అవతలకి వెళ్ళిన వసంత తన మంచం చేరింది.

ప్రొద్దుటినుండి అకారణ ఆగ్రహా
వేశాలకి గురి అయిందేమో పాపం వసంత
చిపి మనస్సు పూర్తిగా గాయపడింది
నిండా పదేండ్లునిండని వసంత మనస్సు
పరిపరివిధాల పరుగెత్తింది "ఛీ
తనంటే అందరికీ కోపం చెల్లాయి
అంటే ముద్దు తమ్ముడంటే గారాం నేనే
యెవ్వరికీ అక్కరలేదు ఎందుకు నేనంటే
వాళ్ళకంత కోపం? పెద్ద దాన్ననా? కాదు,
కాదు. మొన్న అమ్మ ప్రక్కింటి అత్త
య్యతో చెబుతూంది. "ఈ వసంత మాకు
పెండ్లయి సంవత్సరమైనా కాకుండా
పుట్టిందండీ! నాకేసరదా తీరలేదు. పెండ్ల
యిన మూడు సంవత్సరాలయినా హాయిగ
వుండాలండీ" అంటూ. అమ్మకి యిష్టం
లేనపుడు పుట్టాను కదూ అందుకే నేనంటే
కోపం నేను వాళ్ళకి అవసరంలేదు
వున్నారుగా ప్రమీల, బాబ్జీ" యిలా అను
కుంటూనే వసంత నిద్రపోయింది

తల్లి కాబోలు తట్టి లేపుతూంది
"నాకు అన్నము వొద్దమ్మా" అంది నిద్ర
మత్తులో వసంత "ఏంవమ్మా తల్లీ!
ఇదంతా కోపమే! ఊఁ లే లే
అన్నం తిందువుకాని, మళ్ళీ నేను గదీ
అదీకడుక్కోవాలి" "ఎందుకే దాన్నంత
బ్రతిమలాడుతావు? ఒక్కరోజు అన్నము
తినకపోతే అదేమీ అయిపోదులే! ఒక
పూట భోజనం మానేస్తే ఒంటికి మంచిది
కూడా" సగం హాస్యంగా, సగం నిజంగా
అంటున్న నాన్నగారికి మాటలకు వసంతకి
పూర్తిగా మెలకువ వచ్చింది "హు
నాన్నగారికి నామీద యెంత కోపం! ఔను
నేనేమీ అయిపోను దేవుడా! నాకు
జ్వరంవస్తే యెంత బాగుండును! ఫ్లూ
జ్వరం వచ్చి ప్రక్కింటి మామ్మగారిలాగ
చచ్చిపోతే అప్పుడు తెలుస్తుంది వీళ్ళపని.
అప్పుడయినా పోతేపోయిందిలే అనుకుం
టారేమో" తలగడ వసంత కన్నీళ్ళతో
తడిసిపోతుంటే ఎప్పుడో నిద్రపోయింది.

"వసూ! ఇంకా లేవలేదటే" అంటూ
వచ్చిన కమల, వసంత ముఖంచూసి
ఒంటిమీద చేయి వేసింది వసంత శరీరం
పేలిపోతూంది జ్వరంతో చలికి గడగడ
వణుకుతూంది "అమ్మయ్యో! పిల్లకి
జ్వరం వచ్చిందండీ!" అంటూ కమల
వేసిన కేకలకి ఆనందరావు వసంత దగ్గ
రికి వచ్చాడు నుదుటిమీద చేయివేసి
చూసి "ఔను కమలా! జ్వరం బాగా
వున్నట్లుంది చూడు నువ్వు వెళ్ళి కాఫీ
తీసుకురా నేను ముఖం కడిగిస్తాను
లేమ్మా వసూ! ముఖం కడుక్కుందువు
గాని" అంటూ బుజ్జగిస్తున్న నాన్నగారి
మాటలకు పులిక్కిపడ్డట్లయి విస్తుపోతూ.
ఆనందరావుని చూసింది వసంత "ఎంత
ప్రేమగ మాట్లాడుతున్నారు నాన్న!
తొందరగానయమయిపోతే మళ్ళీ అడ్డమైన
పనులకి తయారవ్వాలి కాబోలు, అందుకే
ఈ బాధంత!" కోపంగానే లేచింది
వసంత, కాఫీత్రాగి పడుకుంది. ఆనంద
రావు డాక్టరు కోసరం వెళ్ళారు.

ప్రమీల, వసంత దగ్గరికి రాబోతూంది కాబోలు కమల కేకలు వేసింది. దాన్ని లేపవద్దని తల్లి కేకలు వింటూనే మగ తగ కళ్ళుమూసుకుంది జ్వరం రావాలను కుంది జ్వరం వచ్చింది తరువాత ఏ మవుతుందో। "పోనీ చచ్చిపోతాను అంతేగా" అటుతిరిగి పడుకుంది వసంత.


ఫ్లూ అనుకున్న జ్వరం టైఫాయిడ్ లోకి దిగింది జ్వర తీవ్రతలో ఒళ్లు తెలియకుండ పడివుంది వసంత కమల, ఆనందరావు అన్నాహారాలు మాని వసంత మంచం దగ్గరే కూలబడ్డారు ప్రమీల, బాబ్జీ, బిక్కు బిక్కు మంటూ అక్కయ్య వంకే చూస్తూ కూచున్నారు డాక్టరు ఏమీ భయంలేదని చెప్పారు కాని ఆనందరావు దంపతులు చాలా బెంగపడి పోయారు

ఆ రాత్రి మరీ ఎక్కువగవుంది. వసంత ప్రేలాపన. తడిగుడ్డ తడిపి వేస్తూ వుంది కమల "అమ్మా! నేనంటే నీ కిష్టంలేదు నాన్నకి కూడ అంతే! నే నేమయి పోయినా పరవాలేదు ఎప్పుడూ నన్నే తిడతారు" అంటూ పలవరిస్తూంది వసంత కమల దుఃఖంతో ఆనందరావు వంక చూపింది నిండా పదేండ్లు నిండని పసిపిల్ల మాటలా యివి

ఆనందరావు ఒక్క వుదుట లేచి కూతురి మంచంమీద కూచున్నాడు "వసూ! ఎవరు చెప్పారమ్మా నీ వంటే కోపం అని? నువ్వేనమ్మా మాప్రాణం. ఏదో కోపంలో మిగతా వారిద్దరి కన్న పెద్ద దానివి కదా అని నిన్ను కోప్పడ్డ మాట నిజమేనమ్మా కాని ఇలా అను కోకు తల్లీ నువ్వు మా బంగారు తల్లివి" ఆనందరావు కన్నీరు వసంత ముఖంమీద జలజలా రాలుతూంది నాన్నగారి మాటలు వింటున్న వసంత ఆశ్చర్యపోయింది. నాన్నగారికి తనంటే ఇంత ప్రేమా! అదే ఎలా ఏడుస్తున్నారు! అమ్మకూడ బాగా ఏడుస్తూంది మరి తనలా ఎందుకు అను కుంది! నాన్నగారి దగ్గరకు రాబోతున్న బాబ్జీని ఒక్కలాగు లాగింది కమల. "ప్రమీ! ఈశని వెధవని అలా బయటకి తీసికెళ్ళు మరీ గొడవ చేసేస్తున్నాడు! అక్కయ్యకి ఇప్పుడే నిద్రపట్టూంది." తన చెవులని తనే నమ్మలేక పోయింది వసంత అంత గారాబంగ చూసుకునే తమ్ముడిని యెంతలా కేకలు వేస్తూంది అమ్మ అమ్మ నాన్న నిజంగానే బాధ పడ్తున్నారు తనంటే వీళ్ళకి ఇష్టమే అట్లాగయితే తనే తప్పుగ అనుకుందా! "అమ్మా!" అంది వసంత "ఇక్కడే వున్నాను తల్లీ" అంటూ దగ్గరికి వచ్చింది కమల. "అమ్మా! నేను జ్వరం వస్తే బాగుండును చచ్చిపోవచ్చును అని దేవుణ్ణి ప్రార్థించాను జ్వరం వచ్చే సింది చచ్చిపోతానేమో! ఇప్పు డెలాగమ్మా నిజంగానే మిమ్మల్ని వదిలి పెట్టి వెళ్తానేమో అమ్మా" అంటూ వసంత బావురుమంది వసంత మాటలకి వులిక్కిపడ్డారు భార్యాభర్తలిద్దరు కమల



యువ



వెక్కి-వెక్కి ఏడవడం మొదలెట్టింది.

ఆనందరావు కొంత తేరుకొని ''చూడమ్మా వసూ! నువ్వేదో తెలీక కోరుకున్నావు. ''నేను లేకుంటే మా అమ్మ నాన్నకూడ వుండరు. కాబట్టి నన్ను కాపాడు దేముడూ'' అంటూ ప్రార్థించమ్మ నీ కోరిక దేవుడు తప్పక వింటాడు.'' అంటూ కూతురిచేతిలో వెంకటేశ్వర స్వామి పటం పెట్టాడు. తండ్రి చెప్పిన ప్రకారమే తండ్రి ఒడిలో కూచుని దేవుణ్ణి ప్రార్థించి, నిశ్చింతగ పడుకుంది వసంత.

నిద్రపోతున్న కూతురి అమాయక వదనాన్ని చూస్తూ ఆనందరావు, ''చూశావా! కమలా మన తెలివి తక్కువ తనం, అర్థంలేని తొందరపాటు. నిర్లక్ష్యత ఒక పసి మనస్సుని ఎంత గాయ పరచిందో! ఇకనైనా బుద్ధి తెచ్చుకొని పిల్లలు ముగ్గురిని సమానప్రేమతో చూడ డమే మన బాధ్యత అన్నది గుర్తుంచు కోవాలి.'' భర్తమాటలువింటూ కమల, వసంత తలనిమురుతూ వుండిపోయింది.

ఆనాటినుండి వసంతకు జ్వరం దిగ జారింది. క్రమేణ మనుష్యుల్లోకి పడింది. వసంత ఇప్పుడు యెప్పటిలా చలాకీగ వుంటుంది. మరింక వుషారుగ కూడ వుంటుంది. అమ్మా, నాన్నగారు తమ్ముణ్ణీ చెల్లెల్ని కోప్పడితే వాళ్ళని ఆవలికి తీసు కెళ్ళి ఓదార్చి తనూ వాళ్లతో కలిసి ఆడు కుంటూంది.